# పేదవారి ఆత్మగౌరవనికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు...

**మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ...**
**పేదవారికి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం...**
**ప్రజాభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం కృషి చేస్తుంది...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు**



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలో మల్లాపూర్ రాఘవపేట ముత్యంపేట సిర్పూర్ నడికుడ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇంటి కల అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనునిత్యం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం అన్నారు గ్రామాలలో జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామన్నారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసి ఒక్క రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేకపోయిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల వ్యవధిలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు కావున ప్రజలందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం...

**పేదింటి ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...**
**అభివృద్ధి సంక్షేమ కోసం అనునిత్యం కృషి...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**





కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఆయా గ్రామాల ప్రముఖులతో కలిసి అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోని అర్హులైన వారందరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని గ్యారెంటీలను అమలుపరుస్తూ అభివృద్ధి సంక్షేమ వైపు ముందుకు సాగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందన్న కోరుట్ల నియోజకవర్గం మొత్తంలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణం ఎలా జరుగుతుంటే అలా డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శశిందర్ రెడ్డి గ్రూప్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు వివిధ శాఖల మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్





కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం మెట్పల్లి పట్టణం మెట్పల్లి మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ కోరుట మండల అధ్యక్షుడు పంచరి విజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సురభి నవీన్ కుమార్



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం మెట్పల్లి పట్టణం మెట్పల్లి మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ కోరుట మండల అధ్యక్షుడు పంచరి విజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం...

మొక్కలు నాటిన బిజెపి నేతలు...



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏకీన్పూర్ లోని హనుమాన్ దేవాలయ ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ల పిలుపు మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు సూచన మేరకు పర్యావరణం రక్షణలో భాగంగా మా కే నామ్ పే ఏక్ పేడ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ జిల్లా కో కన్వీనర్ సుధవేణి మహేష్ లు మాట్లాడుతూ ప్రజలు పార్టీ కార్యకర్తలు ఇట్టి ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రతి వార్డు లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అడవులు నాశనం చేస్తు ప్రభుత్వమే జెసిబి లతో చెట్లను కూల్చుతుందన్నారు బీజేపీ అమ్మ పేరు పైన ఒక మొక్క నాటి పెంచాలని ప్రకృతిని కాపాడాలని సూచించిందన్నారు ఎకిన్ పూర్ గ్రామానికి చెందిన ఒక నవ వధువు పర్యావరణ పరిరక్షణకు నేను సైతం అంటూ ఒక మొక్క నాటి అక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఈకార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ పర్యావరణ పరిరక్షణ జిల్లా కో కన్వీనర్ సుధవేణి మహేష్ పట్టణ కన్వీనర్ ఎర్ర రాజేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎలల నారాయణరెడ్డి ఉరుమడ్ల చరణ్ ఓం ప్రకాష్ గిన్నెల శ్రీకాంత్ ఓబిసి మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి కచ్చు రమేష్ అజయ్ జాగిలం శంకర్ శనివారపు గంగరాజు జాగిలం శేఖర్ లాండేరి అంజయ్య శనిగరపు రాజేశం జాగిలం వేణు జాగిలం భూమయ్య కచ్చు రమేష్ కచ్చు మల్లయ్య ఎల్లా గంగారం ఎల్లా నర్సయ్య శనిగరపు శివరాజం బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు.

- లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగింది..
- మొదటి విడతలో ఇళ్లు రానివారు ఆందోళన చెందొద్దు..
- ఎవరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వొద్దు.. ఎవ్వరైనా ఇల్లిప్పిస్తానని డబ్బులు అడిగితే నాకు చెప్పండి..
- గణపురం మండలంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..
- గణపేశ్వరాలయంలో రూ.234 లక్షలు.., గణపసముద్రంలో రూ.1128 లక్షలతో కాటేజీలు, బోటింగ్, రెస్టారెంట్ తో సహా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.





భూపాలపల్లి జూన్05(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని

అర్హులైన పేద, నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని, మొదటి విడతలో ఇళ్లు రానివారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఉదయం నుండి సాయంత్రం నియోజకవర్గంలోని గణపురం మండలం గొల్లపల్లి, బసవరాజుపల్లి, జంగుపల్లి, వెంకటేశ్వర్లపల్లి, ధర్మరావుపేట, నగరంపల్లి, కొండాపూర్, సీతారాంపూర్, అప్పయ్యపల్లి, కర్కపల్లి, మైలారం గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తుంటే తాను(ఎమ్మెల్యే) భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. రైతులకు దాదాపు రూ.21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ.500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు ఇళ్లు మంజూరు కాలేదని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

అనంతరం గణపురం మండల కేంద్రంలోని గణపేశ్వరాలయంలో సాస్కి నిధులు రూ.234 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, గణపసముద్రం లో రూ.1128 లక్షలతో కాటేజీలు, బోటింగ్, రెస్టారెంట్ తో సహా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు.





నారాయణఖేడ్ జూన్05(వుదయం ప్రతినిధి): నియోజకవర్గపరిధిలోని హన్మంతరావు పేట గ్రామంలో

శ్రీ శ్రీ భక్త మార్కండేయ మందిరంలో హరినామ అఖండ సప్త కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం గ్రామంలో

ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలనే ఉద్దేశం లో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నరు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి హౌసింగ్ Dr ,సతీష్ తివారి హౌసింగ్ Are ,దారం శంకర్ సెట్ మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ , పండర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, సర్దార్ నాయక్.ఆవుటి శంకరన్న. భూమన్న ,కృష్ణ.సంగమేష్,నగప్ప పటేల్,నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలకు విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 05(వుదయం ప్రతినిధి) పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టిసి టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు కోరారు గురువారం భూపాలపల్లి ఆర్టీసి డిపోలో ఆమె విలేకరులతో మాట్లాడారు. టూర్ 1 ఒక్క రోజులో భూపాలపల్లి నుండి కొమురవెల్లి, కొండ పోచమ్మ వేములవాడ, కొండా గట్టు, ధర్మపురి సందర్శించి రాత్రి భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ- ఫోను 680 రూపాయలు చార్జీలు వర్తిస్తాయని టూర్ 2 ఒక్క రోజులో భూపాలపల్లి నుండి భద్రచలం, పర్ణశాల , మల్లూరు దేవాలయాలను సందర్శించి రాత్రి భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ- ఫోను 700 రూపాయల ఛార్జ్ వర్తిస్తుందని టూర్ 3 ఒక్క రోజులో భూపాలపల్లి నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సందర్శించి రాత్రి భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ- ఫోను 770 రూపాయల ఛార్జ్ వర్తిస్తుందని టూర్ 4 రెండు రోజులలో భూపాలపల్లి నుండి బీజపల్లి ఆంజనేయ స్వామి ఆలయం ఆలంపూర్ జోగులాలు దేవాలయాలను సందర్శించి మరుసటి రోజు రాత్రి భూపాలపల్లికి సూపర్ లగ్జరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ పోనూ 1700 రూపాయల ఛార్జ్ వర్తిస్తుందని టూర్ 5 రెండు రోజులలో భూపాలపల్లి నుండి విజయవాడ కనక దుర్గా అమ్మవారి దేవాలయం, అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామి సందర్శించుకొని మరుసటి రోజ రాత్రి భూపాలపల్లి కి సూపర్ లగ్జరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ పోనూ 2150 రూపాయల ఛార్జి వర్తిస్తుందని తెలిపారు ఇలా ఐదు రూట్లలో పుణ్యక్షేత్రాలు బస్సులు నడపాలని నిర్ణయించాముని, ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. పూర్తి సమాచారం కోసం :- 9959226707, 9701967519, 9849425319, 9908336391 సెల్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం



కొత్తగూడ జూన్ 05(వుదయం ప్రతినిధి ):సీఎం సహాయ నిధి పేదలకు వరం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. మండలంలోని దొరవారి వేంపల్లి గ్రామానికి చెందిన ఈక సారక్క, ఎర్రవరం గ్రామానికి చెందిన ధనసరి యకబాబు ఇరువురు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి లో చేరి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణభీవృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డా"ధనసరి అనసూయ సీతక్కకి విన్నవించగా తక్షణమే సీఎం సహాయ నీది నుంచి చెక్కులను ఇప్పించటం జరిగిందని అట్టి యొక్క చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో గురువారం రోజు కొత్తగూడ మండల కేంద్రం లో బాధితులకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో వజ్జ సురేందర్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బిట్ల శ్రీను, సోలం వెంకన్న, సిరిగిరి సురేష్, యాదగిరి కిరణ్, సునీల్, శ్రవణ్ ధనసరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధి కి 70 కోట్ల నిధులు మంజూరు.

## ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రైజింగ్ 2047,100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ 9 వ వార్డు లింగం చెరువు వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అంతకుముందు ఇటీవల మరణించిన 9వ వార్డు అర్ పి నూరి కి సంతాపంగా మౌనం పాటించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూకపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ నీ జగిత్యాల పట్టణంలో కలపడం జరిగిందని జగిత్యాల చుట్టు గ్రామాల పరిసర ప్రాంతాలు కలపడం వల్ల అభివృద్ధి వేగంగా పెరిగిందన్నారు 100 రోజుల ప్రణాళిక తో పట్టణం పారిశుద్ధ్యం పచ్చదనం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణంలో 18వేల ఇండ్లకు ఉచిత విద్యుత్ 20వేల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా రాష్ట్రంలో డబల్ బెడ్ రూం కలని లో దాదాపు సగం ఇండ్లకు సీసీ రోడ్లు పూర్తి అయ్యాయని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు పట్టణంలో 25 కోట్లతో పనులు జరుగుతున్నాయని జగిత్యాల పట్టణంలో కలిపిన ప్రాంతాలకు 20 కోట్లు స్పెషల్ గ్రాంట్ 50 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని రాయికల్ పట్టణానికి 15 కోట్ల మంజూరు అయ్యాయన్నారు జగిత్యాల ప్రజల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు జగిత్యాల పట్టణంలో తాగు నీటి కోసం 36 కోట్లతో పనులు జరుగుతున్నాయని ఎస్ కే ఎన్ ఆర్ కళాశాలలో తాగు నీటి ట్యాంక్ నిర్మాణంతో శంకుల పల్లె పోచమ్మ వాడ హనుమాన్ వాడ ఇతర ప్రాంతాలకు నీటి కష్టాలు తీరుతాయన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ కౌన్సిలర్ లు శ్రీలత రామ్మోహన్ రావు కోలగాని సత్యం క్యాదసు నవీన్ సిరికొండ రాజయ్య వొంటిపులి రాము ములసపు మహేష్ చిట్ల మనోహర్ రవి శంకర్ ఏఈ లు అనిల్ శరన్ టిపిఓ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి రెవెన్యూ సదస్సులు.

సారంగాపూర్

**బీరుపూర్ మండలాల్లో తెలంగాణ భూ భారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన.**

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**





జగిత్యాల జూన్ 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా లోని సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామం బీర్పూర్ మండలంలో నర్సింహులపల్లి గ్రామలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని భూ సమస్యలేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం%-%2025 భూభారతి నియమావళి%-%2025 అమలుకు సంబంధించి జూన్ 3, 2025 నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి భూ భారతి రెవెన్యూ సదస్సులు జగిత్యాల జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ లోని అన్నీ మండలాల రెవెన్యూ గ్రామాలలో జూన్ 3, 2025 నుండి జూన్ 20, 2025 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నాయి ఈ సదస్సులలో అధికారులు గ్రామాల వారీగా సందర్శించి రైతుల భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారు రైతులు తమ భూ సమస్యల దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలను సమర్పించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు జగిత్యాల జిల్లాలో జూన్ 3 నుండి జూన్ 20 వరకు జరగబోయే రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ రెవెన్యూ గ్రామాల వారీగా వచ్చిన అటువంటి దరఖాస్తులను నేరుగా పరిశీలన చేసి పరిష్కరించాలని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ సారంగాపూర్ బీర్పూర్ తహసీల్దారులు ఎంపీడీవోలు రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మృతుని భౌతిక ఖాయానికి పూలమాల వేసిన రవీందర్ రెడ్డి.



రాయపర్తి జూన్ 5 (వుదయం ప్రతినిధి ):మండలం ఊకల్ గ్రామం పిల్లి కుంట తండాకు చెందిన అజ్మీరా రవి( లాయర్) కుమారుడు అజ్మీరా అభినవ్ చంద్ర ఆనారోగ్యంతో మృతి చెందారు ,వారి భౌతిక కాయానికి పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్,మండల నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడటం నా బాధ్యత

## -ఎమ్మెల్యే జారె



జూన్ 5 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి ): అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట అశ్వారావుపేట ములకలపల్లి చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మానవతా దృక్పథంతో ముందడుగు వేస్తున్నారు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొందిన వారు ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగ ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయించి హైదరాబాద్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో 245 అప్లికేషన్లను స్వయంగా అధికారులకు అందజేశారు సంబంధిత బాధితులకు వీలైనంత త్వరగా సహాయం అందించాల్సిందిగా అధికారులను కోరారు పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఘనంగా చిట్టెం అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలు





నారాయణపేట జూన్ 5(వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లా ప్రాంగణంలోని అనాధాశ్రమంలో ఆర్టీవో బోర్డ్ సభ్యులు పోషల్ రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చిట్టెం అభిజయ్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమంలో చిన్నారుల కు నోట్ పుస్తకాలు పండ్లు పంపిణి చేశారు. అదేవిదంగా వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సలీం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు, మాజీ కౌన్స లర్ ఆలనూరు వినోద్, పేరపళ్ళ శంకర్, అన్వార్ సునీల్, జనార్ధన్, సుతారి సత్తిరెడ్డి,బుర్ర బసప్ప, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేతలు



రాయపర్తి జూన్ 5 (వుదయం ప్రతినిధి ) :మండలం తిర్మలయాపల్లి గ్రామనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ చొప్పరి గట్టుమల్లు కూతురు నందిని - అజయ్ కుమార్ వివాహం వర్ధన్నపేట ఫంక్షన్ హాల్లో జరుగగా ఈ వివాహ వేడుకలో బిఆర్ ఎస్ నేతలు పాల్గొని, నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, దోకుడు దేవేందర్, అశ్రఫ్ పాషా, కొమ్ము రాజు, ఎండీ యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం.

పరకాల జూన్ 5 (వుదయం ప్రతినిధి): నడికుడ మండలంలోని రాయపర్తి రైతు వేదికలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా రాజేంద్రనగర్ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం సురేష్ మాట్లాడుతూ వరి మొక్కజొన్న పత్తి ప్రధాన పంటలపై రైతులకు పలు సూచనలు చేశారు ప్రధానంగా నూనె గింజల పప్పు గింజల ఉత్పత్తిపై రైతుల దృష్టి సారించాలని తెలిపారు అదే విధంగా డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ల వినియోగంపై రైతులకు సూచనలు చేశారు మహిళలు స్వయం సహాయక బృందాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు అదే విధంగా ఆయిల్ పామ్ పంటలపై ఉద్యానవన అధికారిని పి మధులిక అవగాహన కల్పించారు మామునూరు కెవికె శాస్త్రవేత్త జే సాయికిరణ్ మాట్లాడుతూ పశువులకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు జోరు ప్రశాంత్ జనగాం ప్రదీప్ మరియు గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు అలాగే పర్యావరణ దినోత్సవాణ్ణి పునస్కరించుకొని రైతువేదిక ఆవరణంలో శాస్త్రవేత్తలు మరియు రైతులు మొక్కలు నాటడం జరిగింది

# సుల్తాన్‌నగర్ గ్రామస్తుల కల నెరవేరిన వేళ..

## -మండల అధ్యక్షుని చొరవతో గ్రామంలో తాత్కాలిక రేషన్ షాపు ఏర్పాటు



నిజాంసాగర్ జూన్ 05 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్‌నగర్ గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో గ్రామస్థులు గత కొన్ని నెలలుగా రేషన్ కోసం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడం వల్ల, ప్రజలు సమీప గ్రామాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి రావడం, భారీగా రద్దీ ఉండడం వల్ల పెద్దలు, మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామస్థులు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ని సంప్రదించి తమ బాధను తెలియజేశారు. సమస్యపై సత్వర స్పందననిచ్చిన ఆయన నేరుగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దృష్టికి తీసుకెళ్లడంతో అయన నిజాంసాగర్ తహసిల్దార్, బాన్సువాడ సబ్ కలెక్టర్ లను సంప్రదించి రేషన్ పంపిణీకి అనుమతి ఇవ్వాల్సిందిగా కోరారు. అధికారులతో విస్తృతంగా చర్చించిన తర్వాత, గ్రామంలోనే తాత్కాలిక రేషన్ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయడానికి ఆమోదం లభించింది. దాంతో ఈరోజు సుల్తాన్‌నగర్ గ్రామంలో మూడు నెలల రేషన్‌ను అక్కడికక్కడే నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. దీంతో రేషన్ లబ్ధిదారులు ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. రేషన్ కొరకు ఇతర గ్రామాలకు వెళ్ళవలసిన దూర భారం తప్పిందని వారు పేర్కొన్నారు

# మెట్ పల్లి పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత.

-నెరవేరుతున్న పేదవారి సొంతింటి కల.

-అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.

-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోమిరెడ్డి విజేయ్ ఆజాద్



మెట్ పల్లి జూన్ 05 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ 8.9.10.20వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోమిరెడ్డి విజేయ్ ఆజాద్ లు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిర ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొజెటింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపాలిటీ కి ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు.



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ హైద్రాబాద్ కోరుట్ల మున్సిపాలిటీ కి టిజిపిసిజి ఉత్తమ పర్యావరణ పని తీరు అవార్డుకు ఎంపిక కాబడినది ఇట్టి అవార్డును గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ గూగులోత్ రవి ల చేతుల మీదుగా హైదరాబాద్ లో తీసుకోవడం జరిగింది ఈసందర్భంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణ పరిధిలో ఇంటింట చెత్త సేకరణ వెహికల్ ట్రాకింగ్ సిస్టం తడి చెత్త తో ఎరువు తయారీ డి ఆర్ సీ సీ సెంటర్ ద్వారా చెత్తను తడి పొడి చెత్త గా వేరు చేస్తూ పర్యావరణానికి హానికలుగకుండా ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చుటకు మున్సిపల్ ఆటోల ద్వారా సేకరించిన చెత్తను వివిధ రకాలుగా వేరుచేసి రీసైక్లింగ్ కొరకు పంపడం జరుగుతున్నదని ఇందుకుగాను తెలంగాణ ప్రభుత్వ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గారు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సర్వే నిర్వహించి మన కోరుట్ల మున్సిపాలిటీని "ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డుకు ఎంపిక కాబడినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకరించినందుకు పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు

# భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 05(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలో కొనసాగే భూభారతి రెవెన్యూ సదస్సులో వివిధ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు టీం 01టీం 02 గా గ్రూపులుగా ఏర్పడి మండలానికి తూర్పు దక్షిణ దిశలుగా రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు బీరసాగర్ గ్రామ ఎంపీపీస్ పాఠశాల లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 26 దరఖాస్తుల స్వీకరించినట్లు బొమ్మపూర్ గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వివిధ అంశాలపై 108 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు మొత్తం ప్రజల వద్ద నుండి వివిధ రకాల 134 దరఖాస్తులను స్వీకరించినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు సౌభాగ్యవతి,ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి,జూనియర్ సహాయకులు బాలరాజు, భార్గవి, సంపత్, శ్యామ్, గ్రామపంచాయతీ కార్యదర్శి మంజూర్, లతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

